# "GITAMRUTAM"

# గీతామృతం

**(Poetry in Telugu & English)**




Bharat Bhasha Bhushan

**Dr. Ketavarapu Rajyasri**

Gitamrutam
by
Dr. Kethavarapu Rajyasri

(C) author

*First Published : June, 2015*
*Copies : 500*


*Published by:*
Dr. Kethavarapu Rajyasri
Hyderabad-20

*For Copies:*
Dr. Kethavarapu Rajyasri
301, Gokul Apartments,
Street No.4, Ashoknagar,
Hyderabad-20
Cell : 8500121990
Phone : 040-2765 0267
E-mail: rketavarapu@gmail.com

Price: Rs.101/-
US : $5

*DTP*
K. Bala Krishna
Hyderabad.

*Printed at:*



He made me laugh heartfully
Admired my singing cheerfully
Enjoyed when I played like monkey
Clapped when I crawled like cat
Totally he made me a small kid
His expressive eyes
Innocent smiles
Gave me immense happiness
That con't be expressed in words
I wrote "Gitamrutam" (English)
Keeping him on my lap
I memorised the mischievous
childhood  deeds
Of Lord Sri Krishna
When I experienced
The playful acts of
My grandson AKSHAR
I dedicate this book to AKSHAR
Who gave me the whole lot of
Happiness in the world

With love
Ammamma

## PREFACE

“BHAGAVAD GITA' is Knowledge of ETERNAL SELF, the Process of “BHAKTI YOGA” and identity of “ABSOLUTE TRUTH”. It is applicable to mankind in every walk of life irrespective of their age. It is awareness about human existence, the real purpose of being in this world and the struggle for survival.

This Divine Nectar,”Bhagavad Gita” is the philosophical and religious conversation between Lord Sri Krishna and Arjuna which took place in the Kurukshetra War field just before the onset of war. Sanjay (the disciple of great sage,Bhagavan Vyasa) having obtained the power of divine vision through Bhagavan Vyasa, narrated the conversation of Sri Krishna and Arjuna to King Dhrutarashtra which was passed on to the spiritual benefit of mankind.

The spirit of Bhagavad Gita is mentioned in Bhagavad Gita itself. It is just like this: If we want to take a particular medicine, we have to take the medicine according to the directions written on the label. We cannot take the medicine according to our own whim and fancy or according to our friend's suggestion. In the same way Bhagavad Gita should be taken or accepted as directed by speaker of it i.e. Lord Sri Krishna.

Bhagavad Gita contains 18 adhyayas and 700 slokas. I have selected and translated 108 slokas in simple language and abridged form in Telugu called “Rekkalu and in English called “Wings” to elevate common man to understand their inner true self and thereby progress towards attaining spiritual fulfillment.

If I have any credit in this matter, it is only that I have tried to present BHAGAVAD GITA in abridged poetry form called REKKALU (Wings) to fulfill my personal urge.

Where there is light, darkness cannot stand

Where there is knowledge, ignorance cannot remain

While reading “Gita” readers feel the philosophy of “Work” in their daily life.

**Rajyasri**

*MANDALI BUDDHA PRASAD*
*Deputy Speaker*
*Andhra Pradesh Legislative Assembly*

*Ph. Off. : 040-2323 3699*
*Cell : 98487 80872*
*Public Gardens*
*Hyderabad - 500 004.*

*Date: 27.05.2015*

# FOREWARD

In Indian philosophy three books namely the Upanishads, the Brahma Sutras and the Bhagvad Gita are called the Spiritual Trinity Prashtanatrayam. They constitute the final authority on scriptural matters. There is no conflict of views among these three. The elucidation of the ultimate reality and the means of realizing it are categorically stated in these books. If a question is raised, as to which is the scriptural authority in Hinduism, the answer is this Trinity. There is not a single cardinal point in Hinduism that is not touched in these books. Elaborate treatment of particular aspect of spirituality such as Bhakthi and Yoga maybe found in other books. But, they are mere explanations of what are pithily stated in the Scriptural Trinity. If ever, a conflict arises between the statements in the Prashtanatrayam and other sacred books, the verdict of the former alone is traditionally accepted as final.

Among the three scriptures of Prashtanatrayam, "Bhagvad Gita" is a wonderful scripture and holy document with authoritative statements encountered the opposition and meet the attacks of the heterodox. The Mahabharata, the Great Epic is 'held to be the fifth Veda. The Bhagavad Gita finds a place in this stupendous record of human activity, aspirations and achievements. Chapters 25 to 40 of the Bhishma Parva constitute this immortal discourse. It contains 18 chapters. The verses number seven hundred. Conversely, Mahabharata condensed into philosophy becomes Gita. What the heart is to the human body, the Gita is to the Great Epic, i.e., Mahabharata.

Res. : Flat No. 501, Dhana Lakshmi Towers, Dharam Karam Road, Ameerpet, Hyderabad, Phone : 040-2373 3754
Gandhi Kshetram, Avanigadda, Krishna District, PIN: 521121, Off. : 08671-272056
email: mandalibuddhaprasad@gmail.com

It is believed for thousands of years that Gita is the perfect guide to those who aspire to build a perfect personality. Mahatma Gandhi followed this principle in letter and spirit through-out his life.

Swamy Vivekananda emphasized "Those who work without any consciousness of their lower ego are not affected with evil, for they work for the good of the world. To work without motive, to work unattached, brings the highest bliss and freedom. This secret of Karma Yoga is taught by Lord Sri Krishna in the Gita."

Dr. Ketavarapu Rajyasree is a seasoned poetess. She selected 108 Slokas out of the 700 S1oks of Bhagvad Gita to translate them into easy verses of Rekkalu which is a newly developed verse form. For that matter, the number 108 has got its own significance in the Hindu tradition. She picked up a few important Slokas from Bhagvad Gita and translated them into Telugu in easy verses for the benefit of average readers and also transcribed the verses into English for the use of non-Telugu-readers which is laudable effort. The verses are readable with easy flow and the English translation is also equally good.

I congratulate Dr. Rajyasree for this pioneering effort to inculcate interest and enthusiasm in the youngsters and also non-Telugus on the Indian great scriptures Bhagavad Gita.

(MANDALI BUDDHA PRASAD)

**Deevi Subbarao**
Sahitya Academy Awardee

Plot No.143, Road No.8
Vasavi Colony
Near Astalaxmi Temple
Kothapet, Hyderabad-500035.
Cell : 96762 96184

# The Wings of Bhagavadgita

Upanishads, Brahma Sutras and Bhagavad Gita constitute the Scriptural Trinity- -Prasthanatrayam for the Hindus. They are the final authority on spiritual matters. Among them, Bhagavad Gita occupies special place. Brahma sutras are ephorisms and are not easily understood by the common man.Upanishads are many and they form part of Vedas. They are revealed to the Rishis while they are in contemplation. It is said that if Upanishads are considered as holy Cows, Bhagavad Gita is Milk. That means Bhagavad Gita is the essence of the teachings of Upanishads. What the Bible is for Christians, Bhagavad Gita is for Hindus. It is claimed that Bhagavad Gita itself is an Upanishad. It imparts Brahmavidya, knowledge of the Supreme. It is called Yogasastra, the science of Yoga. Such is the greatness of Bhagavad Gita.

It is given in the form of dialogue between Srikrishna and Arjuna. The setting is the war field. Pandavas and Kouravas ares about to fight with each other. It has its own allegorical significnce. The world itself is said to be the war field. There is constant battle going on between good and bad. Ultimately, the good wins. For that , one must seek the help of God and listen to his advice and follow.

Bhagavad Gita has influenced the thought of people all over the world. It has been translated into many of the world languages. It has been translated into English by Dr. Ketavarapu Rajyasri. She herself provides the answer in the preface. Her intention is to render it in such a way that it becomes easy for the readers to understand . For that she chose the form of "Wings", a special technique recently introduced into Telugu traverse. Already she rendered it in Telugu and the same technique she follows while rendering into English also. She chose 108 slokas only for the translation out of all the slokas of Bhagavad Gita.

On perusing the translated slokas, one gets the feeling that her translation is fairly good and readable.

Soul enters
New body
As rags are left behind
while new apparal is put on

Body
Temporary abode

As air carries fragrance
Man carries emotions
Of preceeding births
into new birth

Deeds link
Births

Thus, translated slokas bring out the essence of the original ones. Many more such slokas can be shown as examples.

Her attempt is laudable and deserves to be congratulated. She has already written books in Telugu which are appreciated by the learned and the common man alike. Let us hope she will bring out many more works which will please the lovers of poetry.

Hyderabad
25-05-2015

**Deevi Subbarao**

# My Word

As you are all aware that I have written "Gitamrutam" in Telugu which was widely applauded by not only the learned but also by the common man who felt happy that they could understand Bhagavad Gita which is in simple language.

This book was inaugurated for the second time in 4th World Telugu Conference held in London by United Kingdom Telugu Association and Vanguri Foundation International on 27th September, 2014 by A.P. Deputy Chief Minister Sri K.E. Krishna Murthy, A.P. Deputy Speaker Sri Mandali Buddha Prasad. Sri Vanguri Chitten Raju, KILLI Satya Prasad, Yarlagadda Lakshmi Prasad, Tanikella Bharani and other Literary Personalities were present on the Dias.

Sri K.E. Krishnamurthy congratulated me and said that the essence of Bhagavad Gita was narrated in simple language and in abridged form. The same response I got from all quarters.

"Yoga Vedanta Vignana Academy, Hyderabad, a spiritual Organisation (Affiliated to Lord Krishna's Life Universe Unlimited) honoured me with title "VEDANTA VAKTA".

I just made an effort to make common man understand the essence of Bhagavad Gita but Lord Sri Krishna gave me a lot in the form of recognition and happiness.

In November, 2014, I went to New Jersey for delivery of my daughter Priyanka. All my friends and well wishers especially the great poet Dr. Tirunagari and Dr. D. Madhusudan, the ENT surgeon advised me that whatever little time I get, I should concentrate on my literary work. Dr. Madhusudan encouraged me to get "Gitamrutham" translated into English. He introduced to me Sri Vaidyula Srinivasa Rao, poet and story writer of Guntur. I am thankful to Dr. Madhusudan garu for the encouragement and help he rendered.

I contacted Sri Vaidyula Srinivasarao from New Jersey. He helped me a lot by doing the spade work for getting it translated into English. I used to discuss with him for clarity of thought and so on. I owe a lot to him and thank him for the help and interest he showered in getting the book published.

As well wishers wish, I utilised whatever little time I got, I translated "Gitamrutam" into English. Bhagavad Gita has been translated into English by many scholars. But I brought out essence of Bhagavad Gita in 108 slokas. It is like a pain killer which gives instant relief to all problems of mankind . It can be carried in hand bag and utilised for finding solution to a particular problem or all the problems of human and feel relieved. This pain killer works for all problems as Lord is All Pervasive.

My respectable thanks to Sri Mandali Buddha Prasad garu, Hon' ble Dy. Speaker of Andhra Pradesh for rendering his valuable opinion about the book. I took many awards from his hands and he has been my well wisher in all my endeavours. Thank u very much Sir for bestowing your affection on me.

I thank Sri Deevi Subbarao garu, Sahitya Academy Awardee for writing inspiring foreword which is like a tonic for me to bring out my best in my future writings.

My thanks to Sri S.V. Rama Rao, Acharya Masana Chennappa for their valuable analysis of “Gitamrutam” (Telugu Poetry).

I thank Sri Sugambabu garu, the pioneer of "Rekkalu" who gave lot of encouragement and the pillar behind this book release.

My thanks and blessings to my grand son "AKSHAR" for keeping me happy and cheerful with his "Bosi Navvu" and gave time to translate" Gitamrutam" into English.

**Rajyasri**

**ఆచార్య ఎస్వీ రామారావు**
(పూర్వ) తెలుగుశాఖాధ్యక్షులు & డీన్
ఉస్మానియా విశ్వవిద్యాలయం

ప్లాట్ నెం.205,
సాయిబాలాజి అపార్ట్‌మెంట్
చిత్రా లే అవుట్
ఎల్బీనగర్, హైద్రాబాద్-074.
సెల్ : 98480 12053

# ధర్మామృతం

భారతీయ వేదాంతసారం భగవద్గీత, కర్మ-జ్ఞాన-భక్తి ధ్యాన ధారల త్రివేణీ సంగమమైన గీత ఆచరణాత్మక తత్త్వం. అందుకే శ్రీ కృష్ణ గూరూపదేశమైన గీతోపదేశానికి ఆధ్యాత్మిక ప్రపంచంలో గురుస్థానం ఉంది. వివిధ భాషల్లో అనువాదాలు, వ్యాఖ్యానాలద్వారా విశ్వవ్యాప్తమైంది.

జరామరణాలు దుఃఖభాజకాలు. మానవ జీవితంలో తలెత్తే శోకగ్రస్త సమస్యలన్నిటికీ పరిష్కారం చూపి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది గీత. అల్పుడననే భ్రాంతి నుండి విముక్తి కలిగించి జీవనయానం ముందుకు సాగటానికి తోడ్పడుతుంది. కింకర్తవ్యతామూఢుడైన నరుడు నారాయణుని ప్రభోధంతో సమస్యా సోపానాలను అధిగమించి పరిపూర్ణతను పొందాడు.

గీతాతత్త్వాన్ని చాటే 108 శ్లోకాలను ఎన్నుకొని కవయిత్రి కేతవరపు రాజ్యశ్రీ గీతా మాధుర్యాన్ని పాఠకులకు చవిచూపారు. మూలంలోని భావాలను పఠితలకు కరతలామలకం గావించారు. అందుకు క్రింది ఉదాహరణలే సాక్ష్యం.

"వాసాంసి జీర్ణాని యథావిహాయ"

(సాంఖ్యయోగం-22)

"చిరిగిన వస్త్రం వదిలి
నూతన వస్త్రం ధరించినట్టు
కొత్తదేహంలోకి
ఆత్మప్రవేశం-

శరీరం
నశ్వరం!      (అను: పు-23)

"నెత్తావిని గాలి మోసుకెళ్ళినట్లు
గతజీవిత భావపరంపరను
జీవుడు మోసుకెళ్తాడు
కొత్త జన్మలోకి"      (అను: పు-66)

వంటి కవితా పంక్తులు గీతకు అనుసృజనలా ఆహ్లాదం కలిగిస్తాయి. గీతాసారాన్ని దేశీ కవితా ప్రక్రియ అయిన 'రెక్కల్లో' రాయటం ఈ గ్రంథంలోని విశిష్టత. నాలుగు చిన్న పాదాలతర్వాత ముక్తాయింపు చరణాలు కవయిత్రి ప్రతిభను నిరూపిస్తాయి.

"ధర్మపాలనే కర్తవ్యం
సంకల్పమే కార్యసిద్ధి
నిర్వికారమే నిశ్చింత
అతీతమైనదే ఆత్మ-

వెలుగు
నా ఉనికి!"

మున్నగు పంక్తులు అందుకు చక్కని దృష్టాంతాలు. "వేదనలో శోధన"

అన్న అర్జునుని విచికిత్సతో ప్రారంభమై "గీతాజ్ఞానం మోక్షకారకం" అన్న సంజయుని ఫలశ్రుతితో ముగియటం ఈ కృతికి శోభను ఆపాదించింది.

వర్తమానకాలంలో రసజ్ఞపాఠకులను అమితంగా ఆకట్టుకొంటున్న కవితారూపం 'రెక్కలు'.

"తళుకు బెళుకురాలు తట్టెడేల
నిక్కమైన నీలమొక్కటి చాలు"

అని నిరూపించే ఈ ప్రక్రియకు సుగమ్‌బాబు దారి చూపగా వర్ధమాన కవులు ఆ బాటలో పయనిస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారు. అందుకు ప్రత్యక్ష(ర)సాక్ష్యమే భారత భాషాభూషణ్ డా॥ కేతవరపు రాజ్యశ్రీ 'గీతామృతం'. 'మహాభార మణిదీపం' ఐన.... భగవద్గీతలోని 'ధర్మామృతా'న్ని ఆస్వాదయోగ్యంగా, సరళసుందరంగా హృద్యమైన శైలిలో మలిచిన రచయిత్రిని మనసారా అభినందిస్తున్నాను. "వెన్నెలమెట్లు" (రెక్కలసంపుటి) ఎక్కిన ఈమె మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను.

-డా॥ ఎస్వీ రామారావు
98480 12053

ఆచార్య మసన చెన్నప్ప
తెలుగుశాఖాధ్యక్షులు
ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఇం. నెం.9-76/2, ఫ్లాట్ నెం.2
రోడ్ నెం.1, ఉదయనగర్ కాలనీ
బోడుప్పల్, హైద్రాబాద్-039.
సెల్ : 98856 54381

# "వేదాంతం రెక్కలు కట్టుకున్న వేళ"

కవయిత్రిగా, ఆధ్యాత్మిక వ్యాసకర్త్రిగా పేరు తెచ్చుకున్న డా॥ కేతవరపు రాజ్యశ్రీ 'రెక్కల్లో గీతామృతం' అందించడం ముదావహం.

కాలాన్ని బట్టి కొత్తగా వస్తున్న ప్రక్రియల్లో 'రెక్కలు' ఒకటి. సుగంబాబుగారు ఏక్షణంలో ఈ ప్రక్రియను ఆరంభించారోగాని ఎంతోమంది కవులు దాన్ని సమాదరించారు. సాహితీలోకం ఆదరణను బట్టి సుగంబాబుగారు స్వయంగా 'ధమ్మపదం'ను 'రెక్కల్లో' అందించి కావ్య జగత్తుకే మహోపకారం చేశారు.

ఇప్పుడు రెక్కల్లో భగవద్గీత అవతరించింది. 700 శ్లోకాలతో అలరారే భగవద్గీతను రాజ్యశ్రీగారు బాగా అనుశీలించి 108 శ్లోకాలను ఏరుకొని గీతాసారాన్ని అందించారు. అధ్యాయాలవంక వెళ్ళకుండా, అసలు విషయాన్ని మరవకుండా కొనసాగిన ఈ కవితారూపానువాదం కమనీయం! రమణీయం!!

పరమేశ్వరుని సృష్టిలో వృక్షజాతులు ఓషధులని, వనస్పతులని రెండు విధాలు. వీటిలో ఓషధులు మొక్కలు. ఈ మొక్కలన్నీ ఔషధగుణం కల్గినవే. నా అభిప్రాయం ప్రకారం కవితలు ఏ రూపంలో ఉన్నా తాత్త్వికతను సంతరించుకుంటే బాగుంటుంది. ఔషధగుణం లేని మొక్కలు లేనట్లే. తాత్త్విక స్పర్శలేని కవితలు ఉండగూడదని అనుకుంటారు. తాత్పర్యం ఏమంటే, కవి

తాత్త్వికుడైనప్పుడే ఆ కవిత రాణిస్తుంది. నవ్యకవితారూపమైన 'రెక్కలు' చాలావరకు తాత్త్వికతను అలవర్చుకున్నవి. సుగంబాబే దానికి ఉదాహరణ. బహుశా వారి అనుయాయులు కూడా అదే మార్గంలో నడవడం నాకు సంతోషాన్ని కల్గించింది.

భగవద్గీత లేకపోతే 'భారతం' లేదు. 'భారతం' లేకపోతే ప్రపంచమే లేదు అని నేను అప్పుడప్పుడంటుంటాను. లేకపోతే, 'భగవద్గీత' లాంటి గ్రంథాలను రచించాక, మనం దాన్నే పట్టుకొని వ్రేలాడడమేమిటి? ఔను! అది జీవనసారానికి, జీవిత లక్ష్యానికి, ఆటపట్టు, అందుకే మన రాజ్యశ్రీ స్వతంత్రంగా కవితలు రాసినా మళ్ళీ 'గీతను' దాటలేదు.

చాలు! ఒక 'ధమ్మపదం', ఒక 'గీతాంజలి', ఒక 'భగవద్గీత' రెక్కలు కట్టుకొని మన ముందుకు రావడమే గాక, మనల్ని ధర్మంపట్ల, సంఘంపట్ల, మోక్షసన్యాసాలపట్ల అనురక్తుల్ని గావించాయి.

డా॥ రాజ్యశ్రీకి సూటిగా చెప్పడం తెలుసు. అంతకంటే సుకుమారంగా ఎక్కువ పాండిత్యం ఉన్న వాళ్ళు సమాసబంధురమైన రచనలు చేసి గందరగోళం సృష్టిస్తారు. అలాగాక  రాజ్యశ్రీగారు భగవద్గీతను సాకల్యంగా హృదయపూర్వకంగా అవాహన చేసినట్లు కనిపిస్తుంది ఈ అనువాదం చదివినప్పుడు.

రాజ్యశ్రీ ముచ్చటగా 108 దొప్పలలో మనకు గీతామృతాన్ని అందించిన తీరును పరిశీలిద్దాం.

రాజ్యశ్రీగారు ఎన్నుకున్న శ్లోకాలన్నీ ముఖ్యమైనవే. శ్రీకృష్ణుని హృదయాన్ని అవిష్కరించేవే. గీతోపదేశానికి ప్రధానకారణం అర్జునునికి యుద్ధభూమిలో కల్గిన విషాదం. దీన్ని దృష్టిలో పెట్టుకొని అనువాదకురాలు అర్జునుని ప్రశ్నతోనే గీతామృతాన్ని ఆరంభించారు. మొదటి నుండి చివరిదాకా ఒకే ఊపులో సాగింది అనువాదం.

రాజ్యశ్రీ అనువాదం స్పష్టతకు, సారళ్యతకు ఆలవాలం.

"శస్త్రాలు ఛేదించలేనిది
అగ్ని దహించలేనిది
నీరు తడపలేనిది
గాలి ఆరబెట్టలేనిది-

అతీతమైనదే
ఆత్మ!"

"నైనం ఛిందంతి శస్త్రాణి" అనే భగవద్గీత, ద్వితీయాధ్యాయంలోని 23వ శ్లోకానికి అనువాదం అది!

విషయం కఠినంగా ఉండవచ్చుగాని, భాష కఠినంగా ఉంటే ఎట్లా? బహుశా ఈ అనువాదకురాలు ఈ విచేచన కల్గిన వారు కనుక కఠినమైన అంశాన్ని సరళమైన భాషలో వ్యక్తపరచి పుణ్యం కట్టుకున్నారు. అసలే వేదాంత విషయాలు కొబ్బరికాయల్లాంటివి. సాధరణ మానవులు చిన్నపిల్లలు. వారికి కొబ్బరికాయలు కొట్టి, అందులోని తీర్థప్రసాదాలిస్తే ఎంత బాగుంటుంది! అట్లావుంది రాజ్యశ్రీ అనువాదం వచనంలో, వచన కవిత్వంలో, నవ్యకవితారూపమైన రెక్కల్లో.

మూలశ్లోకాల్లో ఎన్నో పదాలు, ఎన్నో అర్థాలు తికమకపెట్టే వేదాంత రహస్యాలు. ఇవేవి రాజ్యశ్రీకి పట్టినట్లులేదు. బహుశా ఆమె ఎన్నోసార్లు భగవద్గీతను అధ్యయనం చేసి, అనువాదాలను కూడా పరిశీలించినట్లు నేను భావిస్తాను.

"జాతస్య హి ధ్రువో మృత్యుః" (భగవద్గీత, 2-27) అనే శ్లోకాన్ని ఈ క్రిందివిధంగా రెక్కల్లో బంధించారు డా॥ రాజ్యశ్రీ.

"పుట్టుట
గిట్టుట
మరలపుట్టుట
తథ్యం-

తప్పని దానికి
దుఃఖమేల?"

కేవలం మాటలే బంగారు మూటలుగా భాసిస్తున్నాయిక్కడ! కాని ఆ మాటల్లో ఎంత సత్యం ఉంది! ఎవరు విప్పినా అందుతుంది దాని తత్త్వం!

'రెక్కల' అందం చివరి పాదాల్లో ఉంది. ఈ సంపుటిలో అన్ని రెక్కలచివరి పాదాలను నెమరేస్తే చాలు అద్భుతమైన వేదాంతంలోకి ప్రవేశిస్తాం.

ఉదాహరణకు....

"భగవదర్పణం
దోషహరణం"

కర్మఫలాలను భగవంతునికి అర్పిస్తే ఏదోషం మనకు అంటదు మరి!

ఇట్లే "సంకల్పమే / కార్యసిద్ధి"
"కార్యాచరణమే / కైవల్యమార్గం"
"జీవితం / నీటిబుడగ"
"సుదర్శనం / పండిత లక్షణం"
"అభ్యాసం / కూసువిద్య"
"మోక్షగామి / సిద్ధయోగి"
"సర్వవ్యాపి / సర్వేశ్వరుడు"
"ధ్యానమే / యోగం"
"త్యాగం / శాంతికి మూలం"
"ఉత్తముడు / కర్మఫలత్యాగి"

"ఫలాపేక్ష / కర్మబంధం"
"అజ్ఞానమే / తిమిరం"

ఈ జంట పాదాలను గమనించినప్పుడు రెక్కలప్రక్రియ జన్మసార్థకమైందనిపిస్తుంది. అల్పాక్షరాలలో అనల్పార్థరచనకు 'రెక్కలు' ప్రత్యక్షోదాహరణ!

ప్రక్రియ ఏదైనా జటిలం కాక సుకరం కావాలి. అది 'రెక్కలు' అని నా అభిప్రాయం. నిజానికి ఒక చిన్న అంశాన్ని గాని, ఒక పెద్ద వస్తువునుగాని అద్భుతంగా ఆవిష్కరించ గలిగిన శక్తి రెక్కలకుంది. మహాకావ్యరచనకు కూడా 'రెక్కలు' తగిన ప్రక్రియ.

పద్యంలో ఉన్నా, గేయంలో ఉన్నా వచనంలో ఉన్నా కవిత్వం కవిత్వమే. కవిత్వం ఆస్వాదయోగ్యమైంది కావాలి. అంతశ్చేతనకు కారణమైంది కావాలి. ఇక్కడ వస్తువు సనాతనమైంది. ప్రక్రియ ఆధునికమైంది. రాజ్యశ్రీ సమర్థవంతంగా గీతామృతాన్ని అనువదించారు. అదీ సుందరంగా, శుభకరంగా, సుకుమారంగా, సహృదయవేద్యంగా.

గీతామృతాన్ని 'రెక్కలు'లో అందించిన డా॥ కేతవరపు రాజ్యశ్రీ మొత్తం 700 శ్లోకాలు భగవద్గీతను 'రెక్కలు'లోకి తీసుకొని రావాలని ఆకాంక్షిస్తున్నాను. నాదృష్టిలో వారు "కైతవరపు రాజ్యశ్రీ". ఇంకా రాజ్యశ్రీగారు ఇలాంటి రచనలు మనకందించాలని కోరుతూ వారికి హార్థిక శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

– ఆచార్య మసన చెన్నప్ప

**యం.కె. సుగమ్‌బాబు**
'రెక్కలు' రూపశిల్పి

**502,** సాయితేజ ఎన్‌క్లేవ్
సురారంక్రాస్ రోడ్స్, వెంకట్రామనగర్
హైద్రాబాద్-**55,** సెల్ : **8096615202**

# మనిషి రూపంలో దైవం...

మనిషి ద్వారానే భగవంతుడు తన ఉనికిని చాటుకున్నాడు. అలాగే సాహిత్యం ద్వారానే తనేమిటో చెప్పుకున్నాడు. మనిషినీ, సాహిత్యాన్నీ పక్కన బెడితే దేవుడు అనే పదానికి అర్థం తోచదు.

రెక్కలు ప్రక్రియలో వెలువడిన మూడవ ప్రయోగం డా॥ కేతవరపు రాజ్యశ్రీ రచించిన రెక్కల్లో "గీతామృతం". వేదవ్యాసుడు శ్రీకృష్ణుని నోట గీతాభోద చేశాడా? శ్రీకృష్ణుని బోధను వేదవ్యాసుడు రాశాడా అనేమాట వివాదస్పదంకానే కాదనుకుంటాను. ఎవరి ద్వారా 'గీత' పరివ్యాప్తమయినా, ఒక తాత్విక భూమిక గొప్ప బలాన్నిచ్చింది. ఎవరి నమ్మకాలేవైనా ప్రపంచ సాహిత్యంలోనే అద్భుతమైన, అనన్యమైన కావ్యం 'మహాభారతం'. అందులో అత్యంత కీలకమైంది, ప్రధానమైంది పరమాత్మను నిరూపించే ప్రయత్నం.

"కురుక్షేత్ర' సంగ్రామ ప్రారంభంలో స్వజనులతో యుద్ధమా అని అర్జునుడు ధనుర్బాణాలు వదలి విరక్తిని ప్రకటించగా శ్రీకృష్ణుడు తన అవధిలేని శక్తియుక్తులను ప్రదర్శిస్తూ గీతాబోధ చేయడమే కాక విశ్వరూపాన్ని ప్రదర్శించడం జరిగింది. రామాయణ, భారతాలు మన జాతి నరనరాల్లో ఇంకిపోయిన కావ్యాలు. అక్షేపించడమో, ప్రశంసించడమో ఇప్పుడు ఎవరైనా చేయవలసిన పనికాదనుకుంటాను.

ముందుగా 'రెక్కల్లో గీతామృతం' రాసిన డా॥ కేతవరపు రాజ్యశ్రీగారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. మతపరంగా ప్రపంచ వ్యాప్తంగా బహుళప్రచారంలో ఉన్న గీతాబోధను ఆవిడ రెక్కలప్రక్రియలోకి ఒంచడం, గీతాసారాంశాన్ని రెక్కలుగా ఎగరేయడం నాకు మహదానందాన్ని కల్గించిన విషయం.

గతంలో రెక్కలప్రక్రియ వెలువడిన, శ్రీ పి. వీరారెడ్డి రాసిన 'చాణక్యనీతి', ఇటీవలశ్రీ డి. హనుమంతరావు అనదగిన టాగోర్ గీతాంజలిని రెక్కల్లోకి అనుసృజన చేయడం, ఇపుడు రాజ్యశ్రీగారు 'రెక్కల్లో గీతామృతం'ను వెలువరించడం రెక్కలు ప్రక్రియ సమర్థతను, సమగ్రతను చాటే విషయం అని నేను భావిస్తున్నాను. అందుకు గర్విస్తున్నాను కూడా. ఇక రెక్కల్లో ఒక కావ్యం రావాలని అభిలషించే సన్మిత్రుడు, ఉత్తమకవి, పండితుడు, ఆచార్యులు శ్రీ మసన చెన్నప్పగారి కోరిక కూడా త్వరలోనే రూపు దాల్చుతుందని సవినయంగా తెలియజేస్తున్నాను కాగా...

'రెక్కల్లో గీతామృతం'లో శ్రీమతి రాజ్యశ్రీ రాసిన ఒక రెక్కను పరిశీలిద్దాం.. శ్రీకృష్ణ భగవానుడు తన బోధలో భాగంగా అర్జునితో ఇలా అంటాడు...

"కోపం వలన అవివేకం  
అవివేకంతో స్మృతిభ్రంశం  
తద్వారా చెడుబుద్ధి  
దానితో సర్వనాశనం-"

ఇది గీతాశ్లోకానికి తెలుగు అనువాదం. అయితే

ఇంతటితోనే రాజ్యశ్రీ ముగించలేదు. రెక్కలో చివరి పంక్తులు ఇలా పొడిగించారు...


"అంచెలంచెల
పతనం!"

అంటే కృష్ణుడు చెప్పిన శ్లోకాని సూటి, స్పష్టమైన ముగింపు ఆమె తన మాటల్లో చెప్పడం ఇందులోని ప్రత్యేకత. శ్లోకాన్ని చేస్తోంది ఈ రెక్క ఇంతకన్నా గొప్ప వివరణ కానీ, వ్యాఖ్యానంగాని మరేముంటుంది? ఆకసాన్ని మించి ఎగరడం అంటే ఇదే. ఇది రెక్కల్లో మాత్రమే సాధ్యం.

ఇలా 'రెక్కల్లో గీతామృతం'లో అద్యంతం ఒక అసామాన్య సత్యగాంభీర్యం పరచుకొని ఉంటుంది. ఈ విశేషాన్ని సాధించిన డా॥ రాజ్యశ్రీ ఉత్తమ కవయిత్రిగా సాహితీవేత్తలప్రశంసలను పొందుతారనడంలో సందేహం లేదు.

శుభాకాంక్షలతో...

- యం.కె. సుగమ్‌బాబు



# నేపథ్యం

కురుక్షేత్ర సంగ్రామంలో కదనకుతూహులై నిలిచి ఉన్న
స్వజనులందరినీ చూసి, ఎవరి కోసమైతే ఈ రాజ్యాన్నీ,
భోగాల్నీ, సుఖాల్నీ కాంక్షించాడో, వారితోనే యుద్ధం
చేయటానికి మనసురాక, ముల్లోకాధిపత్యం వరించినా సరే
స్వజనులను సంహరించలేననుకుంటూ,
హృదయం ద్రవించిన అర్జునుడు శ్రీకృష్ణునితో
ఇలా అంటున్నాడు.


**అర్జునుడు :**

కృష్ణా! స్వజనుల వధించి
వరించిన విజయం
రాజ్యం, భోగం
ఎందుకీ జీవితం?-

వేదనలో
శోధన !

## BACKGROUND

Having seen his kith and kin stood well prepared for a curious fight in the war field of Kurukshetra, for whom he longed this kingdom, pleasures and riches - Arjuna was grief stricken to fight with the very same people and kill them even though the leadership of the three worlds given to him. With a wounded heart, Arjuna tells Lord SRI KRISHNA in this manner:




**ARJUNA:**

Krishna! victory resulting
Death of kith and kin;
Kingdom and luxuries
What for this life?

Probe
In grief





**భగవానుడు:**

అర్జునా దుఃఖం తగదు
జననమరణాలకు
పండితులు
అతీతులు-
నిర్వీర్యం చేస్తుంది
నైరాశ్యం !

చిరిగిన వస్త్రం వదిలి
నూతన వస్త్రం ధరించినట్టు
కొత్త దేహంలోకి
ఆత్మప్రవేశం
శరీరం
నశ్వరం!

**BHAGAWAN:**

Arjuna! Don't be aggrieved
Wisemen are
Beyond
Birth and death

Grief
Incapacitates

Soul enters
New Body
As rags are left behind
when new apparel is put on

Body
Temporary abode



శస్త్రాలు ఛేదించలేనిది
అగ్ని దహించలేనిది
నీరు తడపలేనిది
గాలి ఆరబెట్టలేనిది
అతీతమైనదే
ఆత్మ!

పుట్టుట
గిట్టుట
మరల పుట్టుట
తథ్యం-
తప్పని దానికి
దుఃఖమేల?

Weapons cannot pierce through
Fire cannot burn
Water cannot wet
Air cannot dry

Soul is
Eternal

Birth
Death
Rebirth
Are inevitable

Weeping
For unavoidable



స్వధర్మ ఆచరణలో
సంశయించకు
యుద్ధమే
క్షత్రియుల ధర్మం-
            ధర్మోరక్షతి
            రక్షితః

యుద్ధంలో మరణం
స్వర్గాన్నీ,
గెలుపు
రాజ్యాన్నీ ఇస్తుంది-
            అనివార్యం
            కర్తవ్యం!

Never hesitate to
Perform your duty
War is righteous
For Kshatriyas (warriors)

Duty is
Worship

Death in war
Attains Heaven
While victory
Sovereignty

Either way
is good



భావావేశాల్నీ
జయాపజయాల్నీ వదిలి
సమభావనతో యుద్ధం చెయ్
అంటదు పాపం-

నిర్వికారమే
నిశ్చింత

ప్రతిఫలాపేక్షతో
కర్మలు చేయకు,
అలాగని
కర్మలు చేయడం మానకు-

కర్మపాలనే
కర్తవ్యం!

Leave aside all emotions
Victory OR Defeat
Fight with equilibrium
Sin will not touch

Balanced mind
Is at peace

Do not  Perform deeds
Expecting returns
But do not refrain
From doing your duty

Duty is
Divinity



దుఃఖానికి కలతపడక
సుఖానికి పొంగిపోక
సంయమనం పాటించువాడు
స్థితప్రజ్ఞుడు-

రాగద్వేషాలకతీతం
చిదానంద స్వరూపం!

విషయవాసనలతోనే
ఆసక్తి
తద్వారా ఆశ,
క్రోధము

కోరికలు
కళ్లెంలేని గుర్రాలు!

One who maintains equilibrium
Neither worry for sorrows
Nor happy for pleasures
is called “STITAPRAGNA'

Always
balanced

Vices create
Interest in desires
Through them
Greed, Anger

Wants cause
Worries



కోపం వలన అవివేకం
అవివేకంతో స్మృతిభ్రంశం
తద్వారా చెడుబుద్ధీ
దానితో సర్వనాశనం-
అంచెలంచెల
పతనం!

ఎన్నినదులు కలిసినా
చెలియలికట్ట దాటదు సముద్రం
కోర్కెలు కబళించినా
చెదరదు స్థితప్రజ్ఞుడు-
మోహరహితుడు
ముముక్షువు!

Anger brings stupidity
Stupidity brings madness
With that wickedness
Resulting complete ruination

Step by Step
Downfall

Ocean never crosses limits
Despite many rivers flow-in
Though desires pour in
Determined mind never tilts

Above
Lust



జ్ఞానులు
మోహవశులు కారు
బ్రహ్మపదమే
జ్ఞానఫలం-

అఖండజ్యోతి
బ్రాహ్మీస్థితి!

సాంఖ్యులకు జ్ఞానయోగంగా
యోగులకు కర్మయోగంగా
రెండు విధాలుగా
పూర్వం నేనే చెప్పాను-

రెండూ
ముక్తి మార్గాలే!

Wise men never yield
To desires
Eternal Abode is
Fruit of wisdom

Knowledge is
Godliness

State of wisdom for commons
State of deeds for Saints
Two ways of salvation
Imparted by me earlier

Two ways
for Moksha



ఆహారం వర్షం వలన
వర్షం యజ్ఞం వలన
యజ్ఞం కర్మల వలన
సర్వప్రాణులు అన్నం వలన-
కర్మానుస్ఠానం
సృష్టి చక్రానికి మూలం!

కర్మచక్రాన్ని
అతిక్రమించినవాడు
ఇంద్రియలోలుడు
పాపాత్ముడు-
ఎదురీత
ప్రమాదం!

Food due to rains
Rains through Sacrements
Sacrements through deeds
All living beings subsist through food

Cycle of
Nourishment

One who goes against
The cycle of  deeds
Is pleasure seeker
And sinner

Swimming across
Danger



ఉత్తముల కర్మలు
ఇతరులకు ప్రమాణాలు
వారివెంటే
లోకం నడక-

మంచివిత్తనం
ఫలపుష్ప భరితం!

కోరికలు, అహంకారం,
దుఃఖం నాకొదిలెయ్
వివేకవంతుడవై
యుద్ధం చెయ్-

భగవదర్పణం
దోషహరణం!

Deeds of great people
Set standards for others
Entire World
Follow them

Eminent show
Right path

Leave to me
Desires, arrogance and sorrow
Fight the battle
like a wiseman

Surrender and
Be evil free



తగదు

పరధర్మం

ఆచరించు

స్వధర్మం-

ధర్మపాలన

మృత్యుంజయం!

అగ్నిని పొగ

అద్దాన్ని ధూళి

పిండాన్ని మాయ

కప్పేస్తాయి-

అలాగే కోరికలు

జ్ఞానాన్ని!


Do not execute
Others Duty
Perform
your own

One's duty
Paramount

Smoke covers fire
Dust ...Mirror
Illusion
Embryo

Desires cover
Wisdom





రాగద్వేషాలని వీడి
నన్నాశ్రయించి
నన్నే ధ్యానించువాడు
తపఃపునీతుడు-

భ్రమరకీటక
న్యాయం!

ఎవరేవిధంగా నన్ను సేవిస్తారో
ఆ విధంగానే అనుగ్రహిస్తాను
మానవులు
నన్నే అనుసరిస్తారు-


యద్భావం
తద్భవతి!

He who abandon love and hatred
Take refuge in me and
Meditates me
Is Piety

Embodiment of
Holiness

In what manner people serve me
Same way I honour them
Humans follow
Only me

What we sow
We reap



ఫలాపేక్షరహితుడై
కర్తృత్వహంకారాన్ని
జ్ఞానాగ్నిచే భస్మంచేసేవాడు
పండితుడు-

నిరహంకారే
జ్ఞాని!

సర్వము
బ్రహ్మమను భావనతో
యజ్ఞాదికాలు చేసేవాడు
బ్రహ్మనే పొందుతాడు-

సంకల్పమే
కార్యసిద్ధి!


Without interest in fruits of deeds
And burn arrogance into ashes
through his wisdom
Is a Pandit

Learned
Above all

He who performs
Sacrements
Minding all is “Brahma”
(Supreme Lord)
Attains “Brahma”

Aim High
You reach





ఇంద్రియాలని జయించి
ఏకాగ్రత సాధిస్తేనే
జ్ఞానం,
మోక్షం-

శ్రద్ధ, సహనాలు
ముక్తికి సోపానాలు!

అర్జునుడు:

కృష్ణా! కర్మలను వీడమని ఒకసారి
ఆచరింపమని మరోసారి
స్పష్టంగా చెప్పు
ఏది శ్రేష్టం?-

సందేహం
లోలకం!

Overpowering material desires,
With application of Mind
Yield realization;
Salvation


Ways to
Moksha (Salvation)

**ARJUNA:**

KRISHNA! Once to refrain from deeds
Next to perform duties;
Tell clearly
What is best?

Doubt is like
Pendulum





**భగవానుడు:**

త్యాగం, నిష్కామకర్మ
రెండూ శ్రేష్టములే
కర్మయోగము
మిగుల శ్రేష్టం-
కార్యాచరణమే
కైవల్య మార్గం!

ఫలాపేక్షలేని కర్మను
బ్రహార్పణ చేసిన,
తామరాకుమీద నీటిబొట్టులా
పాపములంటవు-
నిమిత్తమాత్రుడు
కల్మషరహితుడు!

**BHAGAVAN:**


Renunciation, Selfless duty
Both are Good
performing one's duty
Is “The Best”

Duty
First

Offer desireless deeds
To the Almighty
Sin will not touch like
Water drop on lotus leaf

Wantless
Happiest





ఆత్మజ్ఞానంతో
అజ్ఞానం నశిస్తుంది
సూర్యసదృశ్యమైన
పరమాత్మ దర్శనం లభిస్తుంది-
తిమిర సంహారం
జ్ఞానదర్శనం!



విప్రుడు, గోవు, గజం,
శునకం, చండాలునిలో
సమభావం కలవాడు
పండితుడు-
సమభావనే
జ్ఞానసిద్ధి!

Knowledge about Soul
Destroys ignorance
Like Glowing Sun
Almighty appears

Sagacity replaces
Stupidity

He Who has egalitarian view
Towards A Brahmin, Cow, Elephant
A Dog and the Downtrodden
Is “Pandith” (learned)

Neutrality is
Enlightenment



మరణించేలోపల
మనో చాంచల్యాన్ని
జయించినవాడే
యోగి-

జీవితం
నీటిబుడగ!

సర్వేంద్రియాలని
జయించిన జ్ఞాని
సర్వదా
విముక్తుడు-

సర్వాశ్య
శరణాగతి!

One who win sovers
Materials desires
before his death
Is a Saint

Control is
Victory

A wise man who
Over come  human desires
Is complete
Liberator

Wantless is
Freeman



యజ్ఞతపాలకు భోక్తననీ,
సర్వలోకాలకూ ఈశ్వరుడననీ
భూతకోటి హితుడననీ
ఎరిగినవాడు శాంత చిత్తుడు-

ఎరుకయే

పరమశాంతి!

సన్యాసమన్నా
యోగమన్నా ఒకటే
సంకల్పాలను వీడనివాడు
కాలేడు యోగి-

అండంలో పిండం

పిండంలో బ్రహ్మాండం!

One who knows me as
Receiving Deity of all Sacraments,
Lord of whole Universe
Well-wisher of all beings is at peace

Awareness is
Peace

Renouncing OR
Sagacity are same
One cannot become Yogi (sage)
without leaving desires

Universe in
Embryo



మితనియతకర్మలు
కలిగిన నియమపరునికి
దుఃఖనాశనయోగం
సిద్ధిశిస్తుంది-

మితమే
ఆనందం!

గాలిలేని చోట
దీపంలా
సాధకుని మనస్సు
నిశ్చలం-

యోగుల సంపద
ఏకాగ్రత!

Disciplinarian with
Regulated activities
Attains a State
Beyond grief

Limit is
Bliss

Like an oil lamp
In windless place,
Practitioner's mind
Is stable

Attentiveness
Sage wealth



యోగయుక్తాత్ముడై
సర్వప్రాణులందు సమదృష్టి కలిగి
అన్ని భూతములందు తనను,
తనయందే సర్వాన్నీ-

సమదర్శనం
పండిత లక్షణం!

మనస్సు చంచలం-సంశయం లేదు
నిగ్రహించుట దుస్తరము
వైరాగ్యనిష్టతో
మనస్సు స్వాధీనం-

అభ్యాసం
కూసు విద్య!

Possessing saintly Soul
Equanimity of all beings
Seeing himself in all
And all in him

Balancing
Sage quality

Mind Oscillates ---No doubt
Difficult to control
By Practice of renunciation
Mind comes to control

Practice makes
Perfect



నామీదే మనసు నిలిపి
శ్రద్ధతో పూజించేవారు
యోగులలో
ఉత్తములు-

ఏకాగ్రతే
ఉత్తమయోగం!

వేలమందిలో ఏ ఒక్కడో
మోక్షానికి యత్నిస్తాడు
ఏ ఒక్కసిద్ధుడో
నన్ను గ్రహిస్తాడు-


మోక్షగామి
సిద్ధయోగి!

One who worship me
With devotion and
Attentive mind
Is Ideal among Sages

Supreme
Weapons

One among thousands
Make effort for  Salvation
The renounced (Sidha)
attains me

Who aspires
reaps fruit



పంచభూతాలూ,
మనోబుద్ధి అహంకారాలుగా
విభజింపబడి ఉంది
నా యీ ప్రకృతి-

సర్వవ్యాపి
సర్వేశ్వరుడు!

ధరణిలోని పుణ్యగంధమై
అగ్నిలో తేజస్సునై
ప్రాణికోటికి జీవమై
నేనే ఉన్నాను-

పూలదండలో
దారం!

This configuration of mine
Is divided into five elements i.e.
Land, water, fire, air, space,
Consciousness, wisdom, arrogance

Almighty
Omnipresent

I exist in
Fragrance on Earth
Glow in Fire
Life in living things

Thread
In garland



నా మాయ దాటడం
ఎవరికైనా దుస్తరం
నన్నాశ్రయించినవారే
తరించగలరు-

ఆశ్రయం
మాయాభ్రంశం!

ఆర్తులు
జిజ్ఞాసులు, జ్ఞానులు
కామితార్థులు
నన్ను సేవిస్తారు-

కోరినవారికి
కోరినంత!

None can overcome
My wheel of destiny
Who come under my asylum
Attain salvation

Asylum end
Illusion

Needy
Wisemen, Learned,
Desirous
Worship Me

Reasons for
Devotion



బహుజన్మల తరువాత
వాసుదేవుడే సమస్తమని
గ్రహించిన జ్ఞాని
నన్నే సేవిస్తాడు-

మనిషికే ఎరుక
మాధవుని ఉనికి!

మరణకాలంలో
నన్నే స్మరిస్తూ
దేహం విడిచినవాడు
నన్నే పొందుతాడు-

స్మరణే
సాన్నిధ్యం!

After many births
The enlightened knows
“VASUDEVA” as Supreme
And worship with devotion

Wisdom brings
Awareness

He who think of me
At the time of his last breath
And leave the physical body behind
Attains ME

Thought of Divine
Is Divinity



చింతనారహితుడై
అభ్యాసయోగంతో
ధ్యానించేవాడు
పరమాత్మనే పొందుతాడు-

ధ్యానమే
యోగం!

భువనశాసనుడు
అఖిల రక్షకుడు, అచింత్యరూపుడు
తేజోమయుడు
పరమాత్మ-

సూక్ష్మరూపుడు
జగద్రక్షకుడు!


One who practice Yoga
Leaving all thoughts
And meditate
Accomplish the Supreme God

Thoughtless mind
God's hub

Dictator of whole Universe
Protector of all beings
And the Glowy is
Almighty

Invisible
Controller





ఇంద్రియాలకు కనపడనిది
నాశనం లేనిది
పునర్జన్మలేని పరమపదమే
నాదివ్యధామం-
పరమోత్తమం
పరంధామం!

శుక్ల, కృష్ణగతులు
జగతిలో శాశ్వతాలు
ముక్తికీ, పునర్జన్మకీ
హేతువులు-
అనుసరణీయం
వెలుగుమార్గం!

Unseen
Undestroyable
Divinity without rebirth
Is My Heavenly Abode

The Final
Abode

Light and Dark phases
Permanent in the World
Light - Genesis for Salvation
Darkness - Genesis for rebirth

Glowy path
Best

యజ్ఞతపోదానాలతో
పుణ్యస్థానం అధిగమించి
ముక్తిని
పొందుతాడు యోగి-

అత్యున్నత స్థానం
బ్రహ్మపదం!

ప్రళయకాలంలో
నాలో లయమైన ప్రాణికోటిని
సృష్టికాలంలో
తిరిగి సృజిస్తాను-

చక్రి
విభూతి!

Through Sacraments,
Meditation and Charity
Yogi attains Salvation
Surpassing sanctified place

Better to
Best

I regenerate
All beings
Who came into my fold
During destruction

Cycle of
Birth & Death

నన్నే నమ్ముకుని, నన్నే ధ్యానిస్తూ
నన్నే సేవించువారి
యోగక్షేమం
నేనే చూస్తాను-

భక్తుని భారం
భగవంతునిదే!

భక్తిపూర్వకంగా
పత్రమో, పుష్పమో; ఫలమో
జలమో సమర్పించు....
స్వీకరిస్తాను....

నీరజాక్షునికి ప్రీతి
నిర్మల భక్తి!

I look after
Welfare of those
Who worship, meditate
With complete faith in Me

Devotion is
Main

Offer with piety
A leaf, flower, fruit
Or water
I accept

Heartful
Devotion

మనసును నామీదనిల్పి
భక్తుడవై సేవించు
ఏకాగ్ర చిత్తుడవై ధ్యానించు
నన్నే పొందగలవు-
సాధనలో
సర్వస్వం!

సప్తఋషులు, సనకాదులు
పధ్నాలుగు మనువులు
నా సంకల్పంతో జనించి
సృష్టించారు సమస్తప్రాణుల్ని-
సృష్టికి మూలం
భగవత్సంకల్పం!

Worship with devotion
Dedicating your mind
On Me
You will attain Me

Commitment
Achieves

Seven Sages, Saints (Sanakas)
Fourteen Demi-Gods
Born with my will
In turn created all beings

Origin is
Almighty

మనసు, ప్రాణం
నా కర్పించి
నా గురించి ముచ్చటిస్తూ
సంతోషిస్తారు జ్ఞానులు-

సత్సంగం
సంతోషతరంగం!

ప్రాణుల హృదయాలలో
ప్రత్యగాత్మను నేనే!
సృష్టి స్థితి లయలలోనూ
నేనే-

జీవాత్మే
పరమాత్మ!

Sages are always Blissful
Surrendering
Their mind and soul
And discussing about Me

Yielding to God
Pleasure

I am the soul
Living in your hearts
I am there in creation,
Administration & destruction

Superiority
form



వేదాలలో సామవేదం
దేవతలలో ఇంద్రుడు
ఇంద్రియాలలో మనసు
ప్రాణులలో చైతన్యశక్తీ నేనే-
శ్రేష్టత్వం
భగవత్స్వ రూపం!

నేను రాక్షసుల్లో ప్రహ్లాదుణ్ణి
కాలాన్ని
మృగాల్లో సింహాన్ని
పక్షుల్లో గరుత్మంతుణ్ణి-
స్వస్వరూప
ప్రకటన!

I am the life in the living
Samaveda among Vedas
Mind in sense organs
Indra among Deities

Lord is
Supreme

I am the time in counting
“Prahlada” in demons
Lion among animals
“Garuda” among Birds

Chief
Among all

ఐశ్వర్యంతోనూ
శోభతోనూ
మెరిసే వస్తువులన్నీ
నా అంశాలే-

వెలుగు
నా ఉనికి!

పార్థా!

అసంఖ్యాకమై
అనేక విధాలుగా
వివిధ వర్ణాకృతిగల
నా దివ్యరూపాన్ని దర్శించు-

ఏకో
నారాయణుడు!

Shining objects
With beauty and
Riches
Are my being

Glow is
God

**PARDHA**!

View my Divine Form
With various, innumerable
Different coloured
Stature

Illustrious
Appearance



**అర్జునుడు:**

దేవా! సమస్త దేవతలను, ఋషులను
సృష్టికర్తనూ
దివ్యసర్పములను
నీలో చూస్తున్నాను-
పరమ సుకృతం
విశ్వరూప దర్శనం!

జగన్నాథా! నీ అనంతరూపం
చూస్తున్నాను
ఆదిమధ్యాంతాలను
కాంచలేకున్నాను-
సర్వమూ తానే
సర్వత్రా తానే!

**ARJUNA**:

Oh' Lord! I see in you
All Angels, Sages
The Creator and
Divine Serpents

Paramount
Divine view

Jagannadha! I perceive your
Universal Form
Not able to view your
beginning, middle and the End

Distinct
Stature



భయంకరాకారంగల
నీవెవరివి,
నీ ప్రవృత్తేమిటి?
తెలియచెప్పు-

ప్రశ్నే
తాళం చెవి!

భగవానుడు:

కాలస్వరూపుడిని నేను
సంహారానికి పూనుకున్నాను
నువ్వుయుద్ధం చేయకున్నా
ఎవరూ జీవించి ఉండరు-

ప్రళయమూ
పరమేశ్వరుడే!

Who you are
With this frightful stature?
What is your identity?
Let me know

Question is
The key

**BHAGAVAN :**

I am the incarnation of Time
Determined for destruction
Even if you do not wage war
No one remains alive

God
The Terminator



మున్ను నాచే హతులైన
భీష్మద్రోణకర్ణులను సంహరించు
అధైర్యం వీడి
శత్రువులను జయించు-

కర్తవ్యం
పరమధర్మం!

అర్జునుడు:

ఓ చక్రధారీ!
నీ పూర్వరూపాన్ని చూపించు
చతుర్భుజరూపాన్నే
మరల ధరించు-

దైవం
మానుష రూపేణ!

Execute Bheeshma, Drona, Karna
Earlier killed by me
Leave timidity
Win over enemies

Righteous
Duty

**ARJUNA**

O'Lord !
Show me your previous form
Attain your
Original appearance

Human form
Fearless



**భగవానుడు:**

అర్జునా! తేలికగా లభించేది కాదు
ఈ విశ్వరూప దర్శనం
దేవతలు నిత్యం
దీనికోసం తపిస్తుంటారు-
దర్శనభాగ్యం
సర్వోత్కృష్టం!

నా యందు శ్రద్ధతో
ఏకాగ్రచిత్తంతో
ఉపాసన చేసేవారు
ఉత్తమయోగులు-
శ్రద్ధాభక్తులు
యోగిలక్షణాలు!

**BHAGAVAN**

ARJUNA! It is not easy to get sight of
This Universal Embodiment
(Viswaroopa darsanam)
Deities always
Aspire for this

Fortune strucks
Once

Who bestow dedication
with single-mindedness
And worship me
Are best Sages

Qualities of
Devotion



అభ్యాసం కన్నా జ్ఞానం
అంతకన్నా ధ్యానం
వీటికన్నా మిన్న
కర్మఫలత్యాగం-

త్యాగం
శాంతికి మూలం!

కోరికలు లేనివాడు,
కర్తృత్వఫలరహితుడు,
భక్తికలవాడు
నాకు ప్రియతముడు-

ఉత్తముడు
కర్మఫలత్యాగి!

Knowledge than practice
Than that meditation
More better
Sacrificing fruits of deeds

Root cause for
Peace

One who have no desires,
Expectations
And pious
Dearer to me

Desireless is
Dearer

శత్రుమిత్రులందు
సమదృష్టి కలవాడు
సుఖదుఃఖాల్లో సముడు
నిరాసక్తుడు-
గోవిందునికి
ఇష్టుడు!

స్థిరచిత్తుడు,
స్థిరనివాసం లేనివాడు,
నిందాస్తుతులందు సముడు
నాకు ఇష్టుడు-
మనోపుష్పార్పణం
మాధవుడికి ప్రియం!


Viewing friends and
Foes alike,
Disinterested,
Equitable in Joy and sorrow

Feel good
Attitude

Firm minded,
Never stays at one place,
Take praise and abuse alike
Is dearer to me

Equilibrium of
Mind





అర్జునా! ఈ శరీరమే క్షేత్రం
ఈ క్షేత్రాన్ని
తెలుసుకొన్నవాడే
క్షేత్రజ్ఞుడు-

దేహమందే
దేహసాక్షి!

నిరంతర ఆత్మజ్ఞానం,
తత్వజ్ఞానచింతన,
వీటికి
విరుద్ధమైనది అజ్ఞానం-

జ్ఞానం
జ్యోతి సదృశ్యం!

Arjuna! This physical body
Is like a field
Whoever knows about it
Is the Fieldsman (Kshetragnudu)

Body witness
Embodied

Continuous consciousness of Soul
Philosophy of thought
Against this is
Stupidity

Knowledge is
Flame



కార్యాకారణములకు
ప్రకృతి హేతువు
సుఖదు:ఖాలకు
పురుషుడు హేతువు-
ప్రకృతి సంయోగమే
సుఖదు:ఖ అనుభవం!

ప్రాణులు నశించినా
నాశనములేని పరమాత్మను
దర్శించగలిగిన వాడే
నిజమైన విజ్ఞుడు-
నిత్యమైనది
పరమాత్మ!

Nature is
Cause for deeds
Man reason for
Pleasures and sorrows

Nature
Unifies

Who ever views
Undestroyable Divine soul
Even after decay of species
Is Learned indeed

Soul is
Eternal



కర్తృత్వంగానీ
కర్మఫలసంబంధంగానీ
జన్మవికారాలుకానీ
అంటనివాడు పరమాత్మ-
పంకిలంలో
పద్మం!


సమస్తలోకాలకు వెలుగు
ఒకే సూర్యుడు,
సర్వదేహాలలో కాంతి
సర్వేశ్వరుడు-
వెలుగే
దైవం!

Untouched by execution of deeds
Fruits of deeds
Or emotions of life
Is Divine Soul

Lotus in
Slush

Sun alone lights up
The entire world
The glow in all living beings
Is Almighty

Brilliance is
God



ఏ జ్ఞానం చేత
మునులు మోక్షాన్ని పొందారో
అదే మరలనీకు
చెప్తున్నాను-

పదేపదే
జ్ఞానబోధ!

సమస్త జీవరాశులకు
ప్రకృతి తల్లి
నేను
బీజాన్ని-

సృష్టికి మూలం
పరమాత్మ!

The Wisdom through which
Sages attained liberation,
I reiterate
The same to you

Repeated
Advice

Nature is the Mother
To all the
Living beings
I am the Seed

Root for
Creation

గుణాల్లో సత్వగుణం
నిర్మలమైనది,
జ్ఞానాసక్తిచేత
అది జీవుని బంధిస్తున్నది-

త్రిగుణాతీత స్థితి
భగవంతుని అభిలాష!

కర్మలందు ఆసక్తిచేత
రజోగుణము
ఆత్మను
బంధిస్తున్నది-

విషయవాసనలు
ప్రతి బంధకాలు!

Satwa Guna (Soft nature)
Is pious among virtues
Urge for knowledge
Bind the beings

Purity is
Divinity

Rajo Guna (Material interest)
Tie the “Soul “(ATMA”)
With interest
In material deeds

Vices are
Obstacles



తమోగుణం
మోహాన్ని కలిగిస్తుంది
తద్వారా జీవుణ్ణి
బంధిస్తుంది-

సూర్యుని
మేఘం మూసినట్టు!

సమభావం కలిగి
కర్తృత్వబుద్ధిని వీడి
బ్రహ్మనిష్టకలవాడే
గుణాతీతుడు-


నిర్గుణుడు
ఉత్తముడు!

Tamo Guna (dull nature)
Creates delusion
Which bind
The beings

Sun covered
By cloud

Possessing egalitarianism
Leaving subjective urge
Having Divine commitment
Is Devout

Best
Qualities



తలక్రిందులుగా ఉన్న
సంసారమనే అశ్వత్థవృక్షం
నాశరహితమని తెలిసినవాడు
వేదవిదుడు-

వైరాగ్యమే
ఖడ్గం!

నెత్తావిని గాలి మోసుకెళ్లినట్టు
గతజీవిత భావపరంపరను
జీవుడు మోసుకెళ్తాడు
కొత్త జన్మలోకి-

జన్మాంతర
కర్మబంధం!

Who knows the upside down
Materialistic Banyan Tree
As imperishable
Is Ved Pandith (learned)

Renunciation is
Sword

As Air carries fragrance,
Man carries emotions
Of preceding birth
Into the new birth

Deeds link
Births



సూర్యచంద్రులు
వెలిగించలేనిది
స్వయంప్రకాశమైనది
నా పరమపదం-
పునర్జన్మరహితం
పరంధామం!

జఠరాగ్నిరూపంలో
ప్రాణులశరీరంలో
ఆహారాన్ని జీర్ణంచేసే
వైశ్వానరుణ్ణి నేనే-
చైతన్యమే
ప్రజ్వలన!

Sun and Moon
Cannot light up-
Self-illuminating
Is My Heavenly Abode

Divine Feet
Birthless

In the form of Fire
Called “Vaiswanara”
I digest the food
In all living beings

God
The digestive enzyme

ప్రతిభా, ఓర్పు, శుచి కలిగి
ద్రోహచింతన, స్వాతిశయం
లేనివారు
దైవాంశ సంభూతులు-

సద్గుణమే
దైవాంశ!

గర్వం, దురభిమానం
కోపం, కాఠిన్యం, అవివేక
దుర్గుణాలు కలవారు
అసురులు-

బంధం
అసుర సంపద!

Who have Brilliance,
patience and tidiness,
Without self - pride, wickedness
Are Godly

Good virtues
At Divinely

Who possess vices of
Pride, False prestige
Anger, Rudeness, stupidity
Are devils

Lust
Evils treasury



కామక్రోధ లోభాలు
నరక ద్వారాలు
ఆత్మజ్ఞాన
వినాశకాలు-

వైపరీత్యమే
వినాశనం!

వేదశాస్త్ర విధులను విడిచి
ఇష్టానుసారం నడుచువాడు
పురుషార్థసిద్ధినీ,
మోక్షాన్నీ పొందలేడు-

అతిక్రమణ
అనర్థం!


Anger, greed, lust
Gateways to hell
Destroy
Knowledge about Soul

Extremity is
Devilish

Relinquishing Vedic, religious duties
Act according to whims and fancies
One cannot attain fulfilment
There by Salvation

Away from
Right path





పూర్వజన్మవాసనలే
సాత్విక, రాజస, తామస గుణాలు
వాటిని
తెలుసుకో-

గతజన్మే
భూమిక!

సత్వగుణులు దేవతలను
రజోగుణులు రాక్షసులను,
తమోగుణులు
భూతప్రేతములను-

గుణానుసారం
పూజలు!

Aware that the qualities of
“Saatwika”, “Raajasa”, “Taamasa”
Are acquired from
Previous birth

Antecedent
Key Role

“Satwa Guna”(Soft nature) worship demi - Gods
“Rajo Guna” (Desirous) worship demons
“Tamo Guna” (wicked nature) worship
Ghosts and Spirits

Right Soul in
Right Mind



పరులనొప్పించని
ప్రియభాషణం
వేదాదులఅధ్యయనం
వాచిక తపస్సు-

మాటే
మంత్రం!

ఫలాపేక్షను త్యజించుటే
సన్యాసమని కొందరు,
కర్మఫలాన్ని విడవడం
త్యాగమని మరికొందరు-

ఆమ్రఫలమే
మామిడిపండు!

Affectionate talk
Hurting None,
Study of “Vedic” literature, etc.
Is penance of speech

Word is
Hymn

Some say renouncing
Expectations is Sainthood
Others say foregoing
Fruits of deeds is Sacrifice

Hand in
Glove

కర్మఫలాలు త్రివిధాలు
కామన కలవారికి
అందుతాయి పరలోకంలో
త్యాగులకి ఎప్పటికీ అందవు-
ఫలాపేక్ష
కర్మబంధం!

ధర్మమందు ప్రవృత్తినీ
అధర్మమందు నివృత్తినీ
బంధన, మోక్షాలను తెలిసినదే
సాత్త్విక బుద్ధి-
విచక్షణే
జ్ఞానం!


Fruits of deeds
Are three types
Desirous get after death
Renouncers never get

Expecting Returns
Link deed

Interest in Righteousness (Dharma)
Disinterest in erroneous
Binding and Detachment Awareness
Is Satva Guna

Discretion is
Saintly





సర్వభూతాలను
ఆడిస్తున్న ఈశ్వరుడు
ప్రాణులహృదయాలలో
నివశిస్తున్నాడు-

లీలా
మానుషం!

సమస్త ధర్మాలు విడిచిపెట్టి
నన్నే శరణువేడు
సర్వపాపాలనుండి
విముక్తి చేస్తాను-

భగవదాశ్రయం
పాపవిమోచనం!

Almighty being
The Life in
All living beings
Lives in their hearts

Soul in
Body

Leaving all virtues
Surrender to me
I will detach
From all sins

Divine fold
End of sins



అతిరహస్యం గీతాశాస్త్రం
నా భక్తులకు అందించేవాడు
ఉత్తమ భక్తుడై
నన్ను పొందుతాడు-

గీతాజ్ఞాన దానం
ముక్తికి ద్వారం!

కృష్ణుడు

పార్థా! ఏకాగ్రచిత్తంతో
నా యీ బోధను విన్నావా?
అజ్ఞాన జనితమైన
నీమోహం నశించిందా?-

అజ్ఞానమే
తిమిరం!

Knowledge of “GEETA SASTRA”
Is utmost confidential
Who reveal to my devotees
Attains Me


Preaching of “Gita”
Pathway to Moksha

**KRISHNA :**

Arjuna did you heed my words
With attentive mind?
Your folly born of ignorance
Vanished?

Foolishness is
Darkness





**అర్జునుడు :**

**కృష్ణా! నీదయ వలన**

**నా అజ్ఞానం నశించింది**

**ఆత్మస్మృతి**

**కల్గింది-**

**శిరోధార్యం**

**నీ ఉవాచ!**

ఇలా శ్రీకృష్ణార్జున సంవాదం తర్వాత అర్జునుడికి కలిగిన సందేహాలన్నీ నివృత్తి అయి, ఆత్మస్మృతి కలిగి, కార్యాకార్యములకు తాను నిమిత్తమాత్రుడనని తెలుసుకుని యుద్ధానికి సన్నద్ధుడౌతాడు.

**ARJUNA:**

Krishna! My illusion Vanished
With your elegance
Knowledge of Eternal Soul
Accomplished

Enlightenment
Lord's grace

This is the essence of "Gita Saastra" which is the conversation between Lord Krishna and Arjuna called Nara-Narayana where the doubts of Arjuna were clarified. He attained self-consciousness and was ready to fight the war leaving the consequences.



**సంజయ ఉవాచ :**

వ్యాసమహర్షి దయవలన
కృష్ణా అర్జునుల
రహస్య సంవాదన
స్వయంగా విన్నాను
సంజయుడి
పుణ్యభాగ్యం

యోగీశ్వరుడైన శ్రీ కృష్ణుడు
ధనుర్ధారి అర్జునుడు
ఎక్కడుందురో, అక్కడ
విజయం, ఐశ్వర్యం-
గీతా జ్ఞానం
మోక్షకారకం!

**SANJAY :**

By the mercy of Maharshi Vyasa
I heard this confidential
Conversation between
Sri Krishna and Arjuna

Fortunate
Sanjay

Where Sage Sri Krishna And
Arjuna with bow in hand exist,
There lies Victory, Prosperity
Opulence and Righteousness

Vision of Nara-Narayan
Eternal Abode



*Bharat Bhusha Bhushan*
**Dr. KETAVARAPU RAJYASRI**, M.Com.
*Deputy Secretary to Government (Retd.)*
*Writer, FreeLance Journalist, T.V. & Radio Artiste, Veena Player, Social Worker*
Flat No. 301, Gokul Apts., St. No.4, Ashok Nagar, Hyderabad - 500 020. T.S.
Phone: 040-2765 0267, Cell: 8500 12 1990

Hobbies : 1. Writing 2. Spiritual Reading 3. Kavitha Goshti 4. Playing Chess

Books Published (17) : Writings in all the latest Kavitha Prakriyalu

1. Oohala Vasantham
2. Truptee Neevekkada?
3. Akasanni Mingalani
4. Neeloki Nuvvu
5. AdhyatmikataVrudhulakena?
6. Rekkallo Gitamrutam
7. Chiru Savvadulu
8. Gunde Chappullu
9. Vennala Metlu
10. Bomma-Borusu (Record as First lady writer in the Prakriya)
11. Akshara Kethanam
12. Cicindreelu
13. Kalakoojithalu
14. Spring of Thoughts
15. Naa London Yatra
16. Telusukodagga Vishayalu
17. Gitamrutam Poetry in English

Compilations : Five (5) Books

Other Writings : Stories, Essays on Social Events, Ahdyathmika Rachanalu, Published in leading magazines.

Awards :

1. BHARAT BASHA BHUSHAN (Akhila Bharatiaya Basha Sahitya Samelan, Bhopal)
2. “VEDANTA VAKTA” by Yoga Vedanta Vignan Samsta, Hyd.
3. “TANGUTURI PRAKASHAM PANTHULU” Award
4. “VANGOORI FOUNDATION INTERNATIONAL”
5. “MOTHER TERESA AWARD” (She Foundation, Hyd)
6. ANDHRA SARASWATHA SAMITHI, Machilipatnam
7. “STREE SHAKTHI” (Kalanilayam, Hyd)
8. “PRAGNASRI” by Sri Kiran Samskruthika Samaakhya
9. “SAHITYA SRI” (Akhila Bharatiaya Basha Sahitya Samelana, Bhopal)
10. “BHASHA SEVA PURASKARAM”(Bhava Tarangani, Machilipatnam)
11. “PRATIBHA PURASKARAM” (Thangirala Memorial Trust)
12 “UTTAMA MAHILA PURASKARAM” (Kamalakar Lalithakala Bharathi)

Felicitations at World Telugu Literary Conferences :

1. TELUGU ASSOCIATION OF NORTH AMERICA (TANA), USA
2. A.P. GOVT. WORLD TELUGU Conference, Tirupati
3. '4th WORLD TELUGU CONFERENCE, UK London'
4. ‘3rd WORLD TELUGU WRITERS CONFERENCE’. Vijayawada
5. ‘SAHITEE BHARATHI’ New Jersey Literary Association

Honorary President : “Chetana” Sachivalaya Saraswata Vedika

Life Time Member :

1. Sri Tyagaraya Gana Sabha
2. Akhila Bharatiya Basha Sahitya Samelanam (Bhopal)
3. Ashok Nagar Welfare and Cultural Society

Advisor : "Adarshavani", Bala Bata' Monthly Magazine

Judge : For many Poetry computation conducted by Cultural organization

Founder Secretary : Andhra Pradesh Secretariat Women Employee Welfare Association